

www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

గురువారం 20, మార్చి 2025 పేజీలు: 04

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

## సేవాగుణం చాటిన నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఝాన్సీరెడ్డి

పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)–మార్చి 19:

పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి. బుధవారం జనగామ జిల్లాలోని దేవరుప్పుల మండలంలోని పలు గ్రామాలలో అనారోగ్యం, కారణాల వల్ల మృతిచెందిన కుటుంబాలను పరామర్శించి బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పెద్దతండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోత్ సుధాకర్ నాయక్ ఇటీవల ఆపరేషన్ చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కోలుకొండ గ్రామంలో ఇటీవల మృతి చెందిన కౌడగాని సోమయ్య కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయాన్ని మిగతా 2లో..





# సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం

- 'రాజీవ్ యువవికాస్' పథకంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగులకు లబ్ది..
- నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)–మార్చి 19:

అచ్చంపేట అంబేద్కర్ కొడాలి దగ్గర తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకం నిరుద్యోగులకు ఎంతో తోడ్పడుతుందని ఈ సందర్భంగా అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పిలుపు మేరకు అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్ల పాటి శ్రీనివాసులు, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజు యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ కృష్ణ చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించడం జరిగినది.. మిగతా 2లో..

# వేసవి దృష్ట్యా జిల్లాలో చర్యలు చేపట్టాలి

- వడదెబ్బ, ఎండ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అర్థమయ్యేలా విస్తృత ప్రచారం చేయాలి
- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాద్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)–మార్చి 19:

ప్రస్తుత వాతావరణ మార్పులకు అనుగుణంగా జిల్లాలో తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారిలతో జిల్లాస్థాయి వాతావరణ మార్పుల టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తీవ్రమైన ఎండల నేపథ్యంలో ఆరోగ్య సూత్రాలు మిగతా 2లో..









# బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం





(మొదటిపేజీ తరువాయి..)

అందజేశారు. అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూమండ్ల కుమారస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురికాగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అప్పిరెడ్డిపల్లి గ్రామంలో పులిగిల్ల రామ నరసయ్య మృతిచెందగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి దృష్ట్యా జిల్లాలో చర్యలు చేపట్టాలి




(మొదటిపేజీ తరువాయి..)

పాటిస్తు వడదెబ్బ నుండి ఎలా చర్యలు తీసుకోవాలనే పూర్తి అవగాహన కార్యక్రమాలు ప్రజలకు అర్థమయ్యే విధంగా అన్ని సాధనాల ద్వారా విస్తృత ప్రచారం కలిగించి ఎండ నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు, మున్సిప ల్, గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మి కులు, వ్యవసాయ కూలీలు, తదితర క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న కూలీలకు సమయం లో మార్పులు చేసి వారికి కావలసిన త్రాగునీరు, ఓఆర్ఎస్ తదితర వసతులు సౌకర్యా లు కల్పించాలని సూచించారు. జిల్లా లోని పశుసంవర్ధక శాఖ అధికారులు పశు సంపద సంరక్షణ తీసుకోవాల్సిన జాగ్రత్తలకు తెలియపరచాలని అన్నా రు. అటవీ శాఖ అధికారులు అడవుల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా ముంద స్తు జాగ్రత్తలు తీసుకుంటూ సంబంధిత అధికారులతో సమన్వయ పరచాలని సూచించారు. నిత్యం అగ్నిమాపక శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాల న్నారు. దాదాపుగా ఉదయం 11 గంటల లోపు వ్యవసాయ మున్సిపల్ గ్రామ పంచాయతీ తదితర సిబ్బంది విధులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, జిల్లా వ్యాప్తంగా ఓఆర్ఎస్, తదితర మందులు ముందస్తు గా సిద్ధం చేసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. బస్టాండ్, రైల్వే స్టేషన్స్, జన సంద్రాలు కలిగిన ప్రదేశాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేసి ఎండ దెబ్బ వలన ఎవరికి ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వాతావరణ మార్పుల నివేదిక ప్రతినిత్యం జిల్లా అధికారులు సంబంధిత సిబ్బందికి తెలియప రచాలని సూచించారు. ఈ సమావేశం అనం తరం ఎండ దెబ్బ నివారణ చర్యలు తీసుకోవల సిన జాగ్రత్తలపై కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్, జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, డి ఏ ఓ విజయనిర్మల, ఉద్యానవ, శాఖ అధికారి మరియన్న, ఉప వైద్యాధికారిని డాక్టర్ ప్రమీల, ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్లు శాంతి కుమార్, రవీందర్, నరేష్ రెడ్డి పాల్గొన్నారు.




## సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం

(మొదటిపేజీ తరువాయి..)

ఈ పథకం కింద స్వయం ఉపాధి రుణాలు ఆరు కోట్ల వరకు మంజూరు చేస్తారని ఆసక్తి కలిగిన నిరుద్యోగులు ఎవరైనా ఏప్రిల్ 5 2025 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఏడాది రాష్ట్రంలో దాదాపు 5 లక్షల మంది యువతకు 6 కోట్లు ఖర్చుతో ప్రభుత్వ రాయతి రుణాలు ఏ పథకం కింద మందులు చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజు యువశక్తి పథకము ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ నిరుద్యోగ యువతీ యువకులకు ఈ యొక్క పథకం ద్వారా ఉపాధి అవకాశాలు లభిస్తాయి స్వయం ఉపాధి పథకం ఏ పరుచుకొని ప్రతి ఒక్కరు కూడా ప్రభుత్వము కల్పిస్తున్నటువంటి ఈ యొక్క ప్రభుత్వ రాయతిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఈ సందర్భంగా పిలుపునిస్తున్నట్టు తెలియజేశారు ఏ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వివిధ మండలాల అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ తాలూకా ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యక్షులు కార్యదర్శులు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగినది.

## వాల్ పోస్టర్ ఆవిష్కరించిన జేపీసీ నాయకులు

**నాచారం, (నేటి ఫోకస్న్యూస్)-మార్చి 19:**

ఏప్రిల్ 5న నాచారంలో నిర్వహించే డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల వాల్ పోస్టర్ ను రాఘవేంద్ర నగర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నాచారం దళిత సంఘాల జేపీసీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం నాచారం దళిత సంఘాల జేపీసీ కన్వీనర్ గా నూతనంగా ఎన్నికైన కరాటే శ్రీరామ్ ను రాఘవేంద్ర నగర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా శాలువ, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల జేపీసీ నాయకులు, నల్లా రాధాకృష్ణ, ఆర్ఎస్ ప్రసన్నకుమార్, నల్లా బాబు, వేముల మారయ్య, కొరపాక అంజి, రాఘవేంద్ర నగర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, మాకుల సంజన్న, రాంబాబు, దేవులపల్లి యాదగిరి, సంతోష్, మురళి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఔట్ సోర్సింగ్ అవకతవకలకు తెరదించాలి

**భద్రాద్రి కొత్తగూడెం, (నేటి ఫోకస్న్యూస్)-మార్చి 19:**

తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ప్రతినిధులు హైదరాబాద్లో నేషనల్ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి, ఔట్సోర్సింగ్ ఏజెన్సీల రద్దు మరియు ప్రభుత్వమే కార్పొరేషన్ ద్వారా ఉద్యోగాల నియామకం చేపట్టాలనే వినతిపత్రం అందజేశారు. అలాగే, సింగరేణిలో ఉద్యోగాలను పూర్తిగా ఇంటర్నల్ అభ్యర్థులతోనే భర్తీ చేయడం అన్యాయం కాబట్టి, 1:3 నిష్పత్తిలో ఇంటర్నల్, ఎక్స్టర్నల్ నియామకాలు చేపట్టాలని, ఎక్స్టర్నల్ అభ్యర్థుల వయోపరిమితిని 40ఏళ్లకు పెంచాలని కోరారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ కి ఘనంగా పాలాభిషేకం

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 19



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని రెడ్డి నియోజకవర్గం ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి గార్ల ఫ్లెక్సీకి ఘనంగా పాలాభిషేకం చేశారు. బుధవారం పెద్దవంగర మండలంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ మాట్లాడుతూ 42%బీసీ బిల్లు ఘనత కాంగ్రెస్ కే చెల్లుతుంది ఎవరు చేయలేని సాహసాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపించారు పది సంవత్సరాల లో బీసీ బిల్లు ఊసే ఎత్తని కెసిఆర్ బీసీ బిల్లును ఇచ్చిన మాట మేరకు అన్ని హామీలన్నీ నెరవేరుస్తాం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం బిసి 42%బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రంగు మురళి గౌడ్, మార్కెట్ డైరెక్టర్ ముత్యాల పూర్ణచేందర్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అనపురం శ్రీనివాస్, మండల బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్,మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి జాను,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బిసు హరికృష్ణ, ముత్తినేని శ్రీనివాస్, శేఖర్,అనపురం వినోద్, రాంచరణ్,లింగమూర్తి,జాటోత్ వెంకన్న సత్యం,జలాలుద్దీన్,అంజయ్య సోమనర్సయ్య, యాకన్న, సోమన్న, ఉప్పలయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మందా కృష్ణ మాదిగకి పాలాభిషేకం

ఖమ్మం

ఈరోజు అనగా 19 మార్చ్ 2025 ఎమ్మార్పీఎస్ పోరాట సమితి ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ వద్ద గల అంబేద్కర్ సెంటర్ నందు పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ వారికి పాలాభిషేకం చేయడం జరిగినది టపాసులు పేల్చుట కేక్ కట్ చేయుట జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు తెలుగుదేశం నాయకులు సామేలు గారు బిజెపి ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావు గారు జనసేన ఎరుపాలెం మండల కోఆర్డినేటర్ మిర్యాల నాగేశ్వరరావు గారు తదితరులు చేతుల మీదుగా కేక్ కట్ చేయుట జరిగినది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సునీల్ గారు కూరపాటి ప్రభాకర్ గారు టిడిపి నాయకులు సామేలు గారు బిజెపి ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావు గారు ఎర్రుపాలెం మండల జనసేన పార్టీ మండల కోఆర్డినేటర్ మిరియాల నాగేశ్వరరావు గారు తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు కార్యక్రమం సజావుగా జరిగినది



# మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మట్టిలో కలుపుతాం

### ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:

కాంగ్రెస్ ప్రభుత్వం మూడు దఫాలుగా ఆటో కార్మికుల నాయకులతో చర్చలు జరిపి అసెంబ్లీలో మీ సమస్యలపై చర్చించి మీకు న్యాయం చేస్తామని చెప్పి, అసెంబ్లీలో ఆటో కార్మికుల సమస్యలపై, ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలపై నోరు మెదపని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రానున్న రోజుల్లో మట్టిలో కలుపుతామని.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య మండిపడ్డారు. రాష్ట్రంలో 8 లక్షలు మంది ఆటో డ్రైవర్లను మోసం చేసిన ఘనత ఈ కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 100 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్న పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెప్తామని ఆయన హెచ్చరించారు. ఆటో మోటార్ రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. సంవత్సరానికి రూ.12,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐదు లక్షల ప్రమాద బీమా, కొత్త ఆటో పర్మిట్లు, మీటర్ చార్జీలు పెంచుతామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చి మోసం చేసిందని, మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన ఎద్దేవా చేశారు.

# వాల్ పోస్టర్ ఆవిష్కరించిన.. జేపీసీ నాయకులు




నేటి ఫోకస్ న్యూస్, నాచారం:

ఏప్రిల్ 5న నాచారంలో నిర్వహించే డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల వాల్ పోస్టర్ ను రాఘవేంద్ర నగర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నాచారం దళిత సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం నాచారం దళిత సంఘాల జేఏసీ కన్వీనర్ గా నూతనంగా ఎన్నికైన కరాటే శ్రీరామ్ ను రాఘవేంద్ర నగర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా శాలువ, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల జేఏసీ నాయకులు, నల్లా రాధాకృష్ణ, ఆర్ఎస్ ప్రసన్నకుమార్, నల్లా బాబు, వేముల మారయ్య, కొరపాక అంజి, రాఘవేంద్ర నగర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, మాకుల సంజన్న, రాంబాబు, దేవులపల్లి యాదగిరి, సంతోష్, మురళి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మాదిగల పెద్దన్నగా సీఎం రేవంత్ రెడ్డి!!

### - మాదిగ జేఏసీ పార్లమెంటు అధ్యక్షుడు వంగూరి జయశంకర్!

నాగర్ కర్నూల్

అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు చట్టం చేసి 9% రిజర్వేషన్ కల్పించి మాదిగల పెద్దన్నగా సీఎం రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచారని మాదిగ జేఏసీ పార్లమెంటు అధ్యక్షుడు వంగూరి జయశంకర్ అన్నారు స్థానిక నాగర్ కర్నూల్ బస్టాండ్ కూడలిలో. బుధవారం. సీఎం రేవంత్ రెడ్డి. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ. ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి. ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి. కీ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి టపాకాయలు కాల్చి స్వీట్స్ పంచుకున్నారు ఈ సందర్భంగా జయశంకర్ మాట్లాడుతూ. ఉమ్మడి రిజర్వేషన్ల వర్గీకరణ చేయాలని మూడు దశాబ్దాలుగా మాదిగ జాతి. సుదీర్ఘమైన పోరాటాలు చేస్తున్న విషయం సకల సమాజానికి తెలిసిందేనని అన్నారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎస్సీల వర్గీకరణకు మద్దతుగా నిలిచి. సీఎం గా ఉండి మాదిగల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాదిగలు గుండెల్లో పెట్టి చూసుకుంటారని అన్నారు మాదిగలంతా సీఎం రేవంత్ రెడ్డి బాటలో నడిచే విధంగా కార్యాచరణ ఉంటుందని అన్నారు ఎస్సీ వర్గీకరణ కావడం కొంతమంది మూరు?లకు ఇష్టం లేదని అలాంటివారు మళ్లీ రాజకీయాలు చేసి అవకాశాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులు చంద్ర స్వామి కాకునూరు మహేష్ హుస్సేన్ గోపి భీమయ్య మల్లేష్ విష్ణు నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన పంచాయతీ కార్యదర్శి డేగల శంకర్

ఫోకస్ న్యూస్ మార్చ్ 19







గ్రామపంచాయతీ కార్యాలయం ముందు బస్టాండ్ ప్రాంగణంలో , జిల్లా కలెక్టర్ దివాకర్ ఆదేశానుసారంగా చలివేంద్రాన్ని ప్రారంభించిన పంచాయతీ కార్యదర్శి డేగల శంకర్. బుధవారం గోవిందరావుపేట మండలంలోని చలివేంద్రాన్ని ప్రారంభించి అనంతరం కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ, ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల, ప్రయాణికులు గ్రామ ప్రజల దాహార్తిని తీర్చాలనే ఉద్దేశంతో, చలివేంద్రాన్ని ఏర్పాటు చేసాం ఎండాకాలం పూర్తయ్యే వరకు , పంచాయతీ సిబ్బంది పర్యవేక్షణలో , నిరంతరం, ప్రయాణికులకు మంచినీళ్లు , అందుబాటులో ఉంచుతామని, , ప్రయాణికులు ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, చలివేంద్రం చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, అన్నారు , ఈ కార్యక్రమంలో, పంచాయతీ కార్యాలయ సిబ్బంది, అశోక్, శివ, అలెగ్జాండర్, నెమలి నరసయ్య, సిబ్బంది గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# ఉమామహేశ్వరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మార్చి 19

నాగర్ కర్నూలు జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన వేముల నరేందర్‌రావు బుధవారం రోజున శ్రీశైలం ఉమా మహేశ్వర దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు మరి అదే విధంగా బిజెపి రాష్ట్ర కన్సల్ సభ్యులు నియమితులైన రేనయ్య బిజెపి కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.



ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నరేంద్రరావు మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లాలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని నాగర్ కర్నూల్ జిల్లా అన్ని మండలాల తో పాటు నియోజకవర్గాలలో బిజెపి కార్యకర్తలు పటిష్టంగా పనిచేసే రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులు గెలిపియ విధంగా కృషి చేస్తామని గెలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో అచ్చంపేట బిజెపి నాయకులు వీరయ్య బాలాజీ జగన్మోహన్ ఆంజనేయులు లింగాల మండలాధ్యక్షుడు సలేశ్వరం ఉపనదుల మండల అధ్యక్షుడు మహేష్ యాదవ్ బల్మూరు మండల అధ్యక్షులు పెద్దయ్య యాదవ్ పొంగూరు మండల అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి అచ్చంపేట సోషల్ మీడియా కన్వీనర్ అనిల్ కుమార్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నర్సింహులపేట మండల కేంద్రంలో MSP% దురు శ్రీపాల్ మాదిగ ఆధ్వర్యంలో SC వర్గీకరణ చట్టం ఆమోదం

నర్సింహులపేట

స్థానిక నర్సింహులపేట మండల అంబేద్కర్ ఆవరణలో పాలాభిషేకం ఏర్పాటు చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో %వీఇూ% మండల ప్రధాన కార్యదర్శి కొమిరె ఉపేందర్ మాదిగ ,గ్రామ అధ్యక్షుడు దురు గిరి మాదిగ, రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సి వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందింది... మంద కృష్ణ మాదిగ గారి చిత్ర పటానికి పాలభిషేకం చేశారూ.. ఈ కార్యక్రమంలో ,పెదమముల యాకయ్య, ఎర్ర నర్సయ్య, ఎర్ర రవి,దురు రవీందర్, కాసం యకయ్య, దురు శేఖర్, కొమిరె మహేష్.. వెంకటమ్మా ,బారతమ్మ, పాల్గొన్నారు...

# యువతను నిరుద్యోగ భృతి,జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ హామీలను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్

**- డివైఎఫ్ఐ నాగర్ కర్నూల్ జిల్లా కమిటి**

**- జిల్లా అధ్యక్షుడు వి సైదులు**

**జిల్లా కార్యదర్శి బి శివ వర్మ**

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మర్చి 19



తెలంగాణ శాసనసభలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్లో యువతను విస్మరించిందని డివైఎఫ్ఐ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు వి సైదులు బి శివ వర్మ లు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఉన్న యూత్ డిక్లరేషన్ లో భాగంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలండర్,నిరుద్యోగ భృతి ,యూత్ కమిషన్ ను ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చారు.కానీ ఈ బడ్జెట్లో నైనా నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే అంతవరకు 4వేల రూపాయల నిరుద్యోగ భృతి కి నిధులు కేటాయిస్తారేమోనని ఆశలు పెట్టుకున్నారు. కానీ బడ్జెట్ ప్రసంగంలో ఎక్కడా కూడా ఎన్నికల్లో ప్రధాన డిమాండ్ గా ఉన్న నిరుద్యోగ భృతి పదమే ఊసేత్తకుండా నిరుద్యోగ యువతను మోసం చేసిందన్నారు. పేరుకు మాత్రమే జాబ్ కేలండర్ ప్రకటించి షెడ్యూల్ ప్రకారం నోటిఫికేషన్ వెయ్యడం లేదన్నారు. ప్రతి ఏడాది రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి కేవలం 57 వేల ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేసి గొప్పలు చెప్పుకుంటుందన్నారు.స్వయం ఉపాధి రుణాలు 6000 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నామని చెప్పి అది కూడా ఐదు లక్షల మంది వరకే ఇస్తామని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ యువత సుమారు 35 లక్షల మంది ఉన్నారు.

రాజీవ్ యువ వికాసం పేరుతో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులో పేరు ఉంటేనే అర్హులని చెప్పడం సరైనది కాదన్నారు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేక చాలామంది ఇబ్బందులు పడ్డారు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులను మంజూరు చేస్తామని చెప్పి ఇప్పటివరకు మంజూరు చేయలేదు.రేషన్ కార్డు లింక్ పెట్టకుండా రాజీవ్ యువ వికాసం పథకాన్ని అర్హులైన నిరుద్యోగులు అందరికీ వర్తింప చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బడ్జెట్లో ఉపాధిరంగానికి కేవలం 900 కోట్లు కేటాయించడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే బడ్జెట్ ను సవరించి నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలకై రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యోగ రేటును దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు ప్రకటనలకు ఇస్తున్న ప్రియారిటి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంపై దృష్టి పెట్టడం లేదన్నారు. అదేవిధంగా క్రీడా రంగానికి కేవలం 465 కోట్ల నిధులు సరిపోవని అన్నారు ప్రతి గ్రామంలో మండల నియోజకవర్గ కేంద్రాల్లో క్రీడా మైదానాలను ఏర్పాటు చేస్తామని చెప్పినా ప్రభుత్వం బడ్జెట్లో మాత్రం అందుకు అనుగుణంగా కేటాయింపులు చేయకపోవడం క్రీడాకారులను విస్మరించిందన్నారు. యూత్ డిక్లరేషన్ హామీల ప్రస్తావనే లేకుండా బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం ప్రకటనలకు పరిమితమవుతున్నది.కాబట్టి యువతను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ వ్యతిరేకంగా రేపు జిల్లా వ్యాప్తంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలకు పిలుపునిస్తున్నట్లు తెలిపారు.

# రాజీవ్ యువవికాసానికి నిరుద్యోగి దరఖాస్తు చేసుకోవాలి

**- అచ్చంపేట అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి చందర్ నాయక్**

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మర్చి 19



రాజీవ్ యువవికాసం పేరుతో రూ 6వేల కోట్ల తెలంగాణ రాష్ట్రంలోని 5 లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి అవ కాశాలు కల్పిస్తున్న రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకి అచ్చంపేట నియోజకవర్గం యువజన కాంగ్రెస్ తరపున ప్రత్యేక ధ న్యవాదాలు. గత పది సంవత్సరాలుగా తీవ్ర అన్యాయానికి గురైన నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు ఉద్యోగాలు కల్పిస్తూనే, మరోవైపు ఉపాధి అవకాశాలు పెంపొందించడం కోసం సబ్సిడిలోన్ అందించడం హర్షించ దగ్గ విషయమని అచ్చంపేట అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి కేతావత్ చందర్ నాయక్. ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సహకరించిన క్యాబినేట్ మంత్రులకు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కి యువజన కాంగ్రెస్ తరపున ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా అచ్చంపేట నియోజకవర్గం లో ఉన్న యువత యువతి ప్రతి ఒక్కరూ దరఖాస్తుచేసుకోవాలని ఈరాజీవ్ యువ వికాసం నిరుద్యోగులకు ఒక గొప్ప అవసరమని వారు అన్నారు.

## అణగారిన వర్గాల హక్కుల గొంతుకగా నిలిచిన మల్లు స్వరాజ్యం..

**విప్లవ ధ్రువతార మల్లు స్వరాజ్యం..**

**ఐద్వా మండల కార్యదర్శి బొల్లం మమత**

తొర్రూరు ఫోకస్ న్యూస్ మార్చి 19



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విప్లవ ధృవ ద్వారా కామ్రేడ్ మల్లు స్వరాజ్యం అమ్మ అని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) తొర్రూరు మండల కార్యదర్శి బొల్లం మమత అన్నారు. బుధవారం తొర్రూరు మండల కేంద్రంలో ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం తృతీయ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం మమత మాట్లాడుతూ, చిన్ననాడే పోరాట పందను ఎంచుకొని వెట్టిచాకిరికి వ్యతిరేకంగా, దున్నేవాడికే భూమి కావాలని నైజాం ను గద్దె దించాలని నినాదంతో సాగిన మహోత్ర పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భాగస్వామి అయి పోరాడిన దీర వనిత మల్లు స్వరాజ్యం అని వారు కొనియాడారు. మల్లు స్వరాజ్యం పోరాట స్ఫూర్తితో ఈరోజు మహిళల అణిచివేతకు వ్యతిరేకంగా, మహిళలపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా వారి స్ఫూర్తితో మహిళలందరూ ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజమ్మ, తిమ్మిడి రమ, ఎల్లమ్మ, వీరమ్మ ,సునీత , స్వరూప ,రిత్విక, అఖిల, పూర్ణ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.